



నంగా దిబ్బలో ఇంకెవరూ బలపరచరట. వీళ్లు ఎర్ర పార్టీ వాళ్ళని. అడవిలో వేటాడి చంపామనీ చెబుతారు. అది అధికార వార్త. దిబ్బ పోలీసుల ఆగ్రహానికి గురి అయిన వారిని స్థూలంగా ఎర్రపార్టీ అనుకోవచ్చు. ఏమైనా ఎర్ర పార్టీకి మంత్రిత్వాలూ, శాసన సభలూ, ఎన్నికలూ వగైరాలతో పనిలేదు గనక, ఆపార్టీ రాజకీయ రంగంలో లేనట్టే లెక్క. మాజీ దిబ్బ ప్రభువు, పదిహేను తరాల రాజరికానికి ఆఖరు వారసుడు, అన్నట్టు, ఎన్నికలు లేని రాజకీయా లేమిటి!

చిక్కేమిటంటే దిబ్బలో ఏ రాజకీయ పార్టీకి మెజారిటీ లేదు. అందు చేత మాట పరిపాలన అమలులో ఉంటుంది. ("మాట" అనే మాట చూసి అపోహపడకండి.) ఎనాడైనా దిబ్బను పాలించే అర్హత "పెద్ద కూటమి"కి ఉంటుంది. అది మెజారిటీ పార్టీ. ప్రతిపక్ష పార్టీల లో ముఖ్యమైనది చిన్న కూటమి. ఒక్కోసారి బుల్లి కూటమి, ఒంటెత్తు కూటమీ వగైరాలు కూడా ఉంటాయి.

కూటములు స్థిరంగా ఉండవు. అందులోని ఏ రోజు ఏయే పార్టీలుండేది చెప్పలేం. పచ్చ పార్టీకీ, ఆకుపచ్చ పార్టీకీ పచ్చిగడ్డేస్తే భగ్గుమంటుంది. ఒక్కోసారి రెండూ పెద్ద కూటమిలో చేరిపోతాయి. అవి రెండూ కలిసినప్పుడల్లా దిబ్బ రాజకీయాలు రక్తి కడతాయి. ఏకమైన క్షణం నుంచీ ఒకదాన్ని ఒకటి కూటమి నుంచి నెట్టెయ్యటానికి విశ్వ ప్రయత్నాలు సాగిస్తాయి. చివరకు ఏమవుతుందా అని జనాలలో గొప్పసస్పెన్స్ పుట్టుకొచ్చేసి

## రచయితలకు, పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటన దారులకు మా దీపావళి శుభాకాంక్షలు !

ఆ సమయంలో వరదలొచ్చి దిబ్బమునిగి పోయినా, జనం ఇళ్ళ కప్పులెక్కి రాజకీయాలు మాట్లాడుకుంటారు గాని వరద అను తలచరు. కనీసం దిబ్బ పత్రికలు చదివే వాళ్ళకు అలాటి అభిప్రాయం కలుగుతుంది.

బై ఎలక్షన్ జరిగినప్పుడల్లా రాజకీయ తెప్ప తలకిందులు కావటానికి ప్రయత్నిస్తోంది. ఒక బక్క పార్టీ వాడు ఎక్కడో కూటమి అభ్యర్థిని పడగొట్టుతాడు. వెంటనే కూటమి నుంచి దుక్క పార్టీ ఒక్క పార్టీల వాళ్ళు రాజీనామా ఇచ్చి, ఒక్క పార్టీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చెయ్యటానికి మంతనాలు ఆరంభిస్తారు. వచ్చేపోయ్యే రాజకీయ సారథులతో దిబ్బ బస్సులూ, దిబ్బరైళ్ళూ కిటకిటలాడి పోతాయి. ఈ మంతనాలనుగురించి వెలువడే వార్తలు - నిజమైనా, అబద్ధమైనా - గొప్ప రాజకీయ సంచలనాన్ని కలిగిస్తాయి.

ఇలాగే ఒకసారి పెద్ద కూటమినుంచి చాలామంది, సభ్యులునిష్క్రమిస్తున్నమనిచెప్పి, చిన్నకూటమిలోచేరుతున్నట్లు పత్రికలకు వార్త ఇచ్చారు. చిన్నకూటమి పెద్దకూటమిగా మారినట్లుస్పష్టమయింది. ఈ సందులో గోడ మీది పిల్లి పార్టీగా వ్యవహరిస్తున్న బుల్లి కూటమి చిన్న కూటమితో చేరింది. చిన్న కూటమిఅధికారంలోకి రావటం ఖాయమన్నారు. శాసన సభను సమావేశ పరచి పెద్ద కూటమి మీద విశ్వాస రాహిత్య తీర్మానం ప్రతిపాదించారు. శాసన సభ్యులు వోటు చెయ్యవచ్చేసరికి పెద్ద కూటమికి వ్యతిరేకంగా నలుగురే నలుగురు వోటు చేశారు.

ఏం జరిగింది ? పత్రికలలో నెల రోజుల పాటు ఊహాగానం అయిపోని పాట కచ్చేరిలాగా సాగింది. జనం ఆసక్తితో చదివి, తిండి కరువూ, ఆకలి చావులూ కూడా పట్టించుకోలేదు.

ఇంతలో ఇంకో బై ఎలక్షన్ వచ్చింది. పెద్ద కూటమి అభ్యర్థికి డిపాజిట్టు పోయింది. అప్పుడు పెద్దకూటమి నుంచి దుక్క, బక్క, కుక్క, నక్క పార్టీల వాళ్ళు భారీ ఎత్తున రాజీనామా ఇచ్చి

ఇట్లా దిబ్బ రాజకీయాలను గురించి ఎంతో ఆసక్తికరమైనవిషయాలు రోజుల తరబడి చెప్పుకు పోవచ్చు. రాజకీయాలు అంటే ఆసక్తి లేని వారికి ఒక్క ముక్కలో దిబ్బ రాజకీయాల సారం చెప్పవచ్చు.

దిబ్బలో ఏ దేశాన్ని గా రాజకీయాలున్నాయి గాని, పరిపాలన లేదు. దిబ్బ ప్రజలకు రాజకీయాలు కావాలి గాని, పరిపాలన అవసరం లేదన్న వదంతి ఒకటి ఉన్నది. □□